# నేడే వ్యవసాయ వర్శిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికలు








ఎం శ్రీనివాస్ యాదవ్, ఎస్ జయరాం ప్యానెల్ సభ్యులు ఎం శ్రీనివాస్ యాదవ్ ఎస్ జయరాం పి మహేష్ ప్యానెల్ సభ్యులు పి మహేష్ ఎస్ అమృత్ రెడ్డి

## గెలుపెవరిదో మరి

బుద్వేల్, మే 15(ప్రభాత ఉదయం): ఈ నెల 16న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికలలో విజయం ఎవరిని వరిస్తుందోనని ఉద్యోగులందరు ఎదురు చూస్తున్నారు. పోటీలో ఉన్న రెండు ప్యానెల్ ల సభ్యులు, ఉపాధ్యక్ష పదవికి పోటీలో ఉన్న మరొకరు నెల రోజుల కు పైగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం రాష్ట్రంలోని 12 కేంద్రాలలో జరుగనున్న పోలింగ్ లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 695 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగిం చుకోనున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘం ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. ఉద్యోగుల ఇంటింటికి వెళ్లి తమ ప్యానెల్ కే ఓటు వేయాలని పోటీ లో ఉన్న వారు ప్రచారం నిర్వహించారు. దూర ప్రాంతాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసే ఉద్యోగులకు రవాణా చార్జీలను కూడా ఇస్తున్నారు. మందు పార్టీలు కూడా జరుగుతున్నట్లు ప్రచారాలు జరుగుతున్నాయి. సాధారణ ఎన్నికలకు మించి వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికల ప్రచారం జరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. శుక్రవారం జరుగనున్న ఎన్నికలకు వర్శిటీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయగా, పోటీలో ఉన్న రెండు ప్యానెల్ సభ్యులు గురువారం సైతం తమకు తెలిసిన వారికి ఫోన్ చేసి ఓటు తమ ప్యానెల్ కే వేయాలని కోరుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని అధికారులు తెలిపారు. రాజేంద్రనగర్ లో నాలుగు పోలింగ్ కేం ద్రాలు, రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో మరో 8 పోలింగ్ కేంద్రాలు ఉ న్నాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 17న రాజేంద్రనగర్ లో నిర్వహించనున్నారు.

**ఉద్యోగులు ఒకే ప్యానెల్ ను గెలిపిస్తే బాగుంటుంది :**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘానికి జరుగుతున్న ఎన్నికలలో రెండు ప్యానెల్ లు, ఉపాధ్యక్ష పదవికి మరొకరు పోటీ చేస్తున్నారు. అయితే ఒకే ప్యానెల్ లో ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే ఉద్యోగులకు మేలు జరిగే అవకాశాలు ఉ న్నాయి. అలా కాకుండ ఒక ప్యానెల్ నుంచి కొందరు మరొక ప్యానెల్ నుంచి కొందరు గెలిస్తే మళ్లీ కథ మొదటికి వస్తుంది. పనులు సరిగ్గా కావని పలువురు ఉద్యోగులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పోటీలో ఉన్న రెండు ప్యానెల్ ల సభ్యులు కూడా ఏదో ఒకే ప్యానెల్ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారంలో ఉద్యోగులను కోరారు.

**పోటీలో ఉన్నది వీరే :**

శ్రీనివాస్ యాదవ్ ప్యానెల్ లో...

ఎం.శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షుడుగా ఉన్న ప్యానెల్ లో ఆసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.రాజు, ఉపాధ్యక్షుడుగా ఎం.దశరథ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.జయరామ్. సంయుక్త కార్యదర్శిగా జి.పరమేశ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎస్.రవీందర్ రెడ్డి , సాంస్కృతిక, క్రీడల కార్యదర్శిగా ఎం. సంజీవ రెడ్డి, సాంకేతిక విభాగం కార్యదర్శి గా జి.సులోచన, కోశాధికారిగా ఎస్ కె నజీర్ లు పోటీలో ఉన్నారు.

పి.మహేశ్ ప్యానెల్ లో....

పి.మహేశ్ అధ్యక్షుడుగా ఉన్న ప్యానెల్ లో అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎస్ శ్రీనివాస్, ఉ పాధ్యక్షునిగా ఎం.క్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అమృత్ రెడ్డి , సంయుక్త కార్యదర్శి గా సీహెచ్ శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సోమ కవిత, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా మహ్మద్ జహంగీర్, సాంకేతిక విభాగం కార్యదర్శిగా జే. ప్రియాంక, కోశాధికారిగా బి.స్వప్నారెడ్డిలు పోటీలో ఉన్నారు.

**ఉపాధ్యక్ష పదవి కోసం......**

వీరు కాకుండ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉపాధ్యక్ష పదవి కోసం అబ్దుల్ అంజద్ పోటీ లో ఉన్నారు.

**తమ ప్యానెల్ నే గెలిపించాలి.**

పోటీలో ఉన్న ఎం.శ్రీనివాస్ యాదవ్, ఎస్.జయరాం ప్యానెల్ సభ్యులు తమ ప్యానెల్ లో ఉన్న వారందరిని గెలిపించాలని కోరుతుండగా, మరో ప్యానెల్ నుంచి పోటీ చేస్తున్న పి.మహేశ్, సామ అమృత్ రెడ్డి లు తమ ప్యానెల్ సభ్యులనే గెలిపించాలని అంటున్నారు. మరి విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూద్దాం.



వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీపై నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న యువత

## వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారిపై షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం

బుద్వేల్, మే 15(ప్రభాత ఉదయం): రాఓంద్రనగర్ వ్యవసాయ కళాశాల లో వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారిపై షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు . షెడ్యూల్డ్ ఉప కులాల పథకం లో బాగంగా 2024-25 కింద మంజూరు అయిన నిధులని వర్మి కంపోస్ట్ తయారీ పై మెళకువలు, అవగాహన కార్యక్రమం ను రాజేంద్రనగర్ వ్యవసాయ కలశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ సుధాకర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయినిక ఎరువులు వాడకం వలన నేల నిర్జీవంగా తయారవుతుందన్నారు . సేంద్రియ ఎరువులతో వానపాముల ఎరువు తయారు చేయడం , వినియోగించడం మంచిదన్నారు. దీంతో భూసారం బాగుంటుందన్నారు. భావి తరాలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. అగ్రానమి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ ఎ హెూస్సేన్ మాట్లాడుతూ, సేంద్రీయ ఎరువులు వాడడం మూలన భూమిలో పోషకాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు



దేశాల భూపాల్ దంపతులను సన్మానిస్తున్న దుంబాల ఉమా రెడ్డి దంపతులు


## రాష్ట్ర ఆర్ టీ ఐ కమిషనర్ దేశాల భూపాల్ - పద్మ దంపతులను సన్మానిస్తున్న దుంబాల ఉమా రెడ్డి ఝాన్సీ రెడ్డి దంపతులు

బుద్వేల్, మే 15(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ కు చెందిన దేశాల భూపాల్ ఆర్ టీ ఐ కమిషనర్ గా నియమితులు కావడం సంతోషకరమని రాజేంద్రనగర్ శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు దుంబాల ఉమారెడ్డి , ఆయన సతీమణి దుంబాల ఝాన్సీ రెడ్డి లు అన్నారు. దేశాల భూపాల్ దంపతులను గురువారం వారు కలసి సన్మానించారు. దేశాల భూపాల్ ఆర్ టీ ఐ కమిషనర్ గా మంచి పేరు తీసుకు రావాలన్నారు.

## త్రివేణి సంగమం మహా గణపతి పూజ సరసకు పుష్కరాలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాలేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ప్రారంభం.... పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు**

**కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చిన భక్తులకు తప్పని తిప్పలు...!**

వరంగల్ మే 15, ( ప్రభాత ఉదయం బ్యూరో):ఉమ్మడి జిల్లా పరిధిలోని కాళేశ్వరం త్రివేణి సంగంలో సరస్వతి నది పుష్కరాలు మహాగణపతి పూజతో గురువారం తెల్లవారుజామున మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, హైకోర్టు న్యాయమూర్తి పుష్కర పుణ్య స్థానాలను ఆచరించారు. శ్రీ శ్రీ శ్రీ మాధవానంద చేతుల మీదుగా పుష్కర స్నానం ప్రారంభించారు. దీంతో కాలేశ్వరానికి భక్తులు పోటెత్తారు. సరస్వతి నదిలో పుణ్య స్థానం ఆచరించి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం జిల్లా అధికారులు పుష్కరాలకు సంబంధించిన ఏర్పాటును పూర్తి చేశారు. కాలేశ్వరంలో సరస్వతి నది పుష్కర సందర్భంగా కాలేశ్వరముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చిన భక్తులకు తిప్పలు తప్పడం లేదని భక్తులు వాపోతున్నారు. వంద రూపాయలు టికెట్ భక్తులను ధర్మ దర్శనం భక్తులను ఒకే లైన్లోపంపడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారని, ప్రధానంగా చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు మహిళలు వృద్ధులు ఇబ్బంది గురవుతున్నారని భక్తులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాలయ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## ఏకశిల సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

**త్రివేణి సంగమంలో సీఎం రేవంత్ రెడ్డి పుణ్యా స్నానం ఆచరించి**

**సరస్వతీ నదికి హారతి సమర్పణ**




వరంగల్ మే 15 ,(ప్రభాత ఉదయం బ్యూరో) ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కరాలను పురస్కరించుకొని ఏకశిలా సరస్వతి దేవి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు. అనంతరం కోసం యాత్రికుల కోసం ఏర్పాటుచేసిన గదుల సముదాయాన్ని ప్రారంభించారు. సరస్వతి పుష్కరాలు సందర్భంగా మంత్రులతో కలిసి త్రివేణి సంఘంలో స్నానం ఆచరించారు. సరస్వతి నదికి హారతి ఇచ్చారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. తెలంగాణ దక్షిణ కాశి కాశీగా ప్రసిద్ధి చెందిన కాళేశ్వరంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పుష్కరాలు పుష్కరాలకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ త్రివేణి సంగమం చేరుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.

## ఉద్యాన కళాశాలలో ఆరోగ్య కేంద్రం

**ప్రారంభించిన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి**



రాజేంద్రనగర్, మే 14(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాల యం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి ప్రారంభించారు. ఉ ద్యాన విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు, సేవలకు గాను డాక్టర్ రోజు విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు. ఈరోజు నుంచి విద్యార్థులకు, సిబ్బందికి ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి. .. మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆరోగ్యం కోసం కావాల్సిన సకల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వర్సిటీ సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితిలోనూ ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. ప్రత్యేకించి ఉద్యాన విద్యలో పర్యావరణంతో మమేకమై పనిచేయడం వల్ల ఒత్తిడి ఉండే అవకాశాలు చాలా తక్కువ అని గుర్తు చేశారు. స్వచ్ఛమైన గాలి వాతావరణంతోనే ఆరోగ్యం ముడిపడి ఉందని తెలిపారు. ప్రతి వ్యక్తి తాను పీల్చుకుంటున్న ఆక్సిజన్ కు సమానమైన విడుదల ఆక్సిజన్ ను విడుదల చేసే మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. భూతాపం పెరగకుండా ఉండేందుకు మానవ ఆరోగ్యం కాపాడుకోవడానికి మొక్కలు నాటడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ డాక్టర్ జే. చీనా, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ పోతరాజు ప్రశాంత్, డాక్టర్ వీరాంజనేయులు, మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, విద్యార్థులు, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది: ధరణి మాత

శంషాబాద్, మే 15( ప్రభాత ఉదయం) అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది అని ప్రముఖ సాయినాథ దేవాలయం ధర్మగిరి వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరణి మాత పేర్కొన్నారు. గురువారం ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. గురువారం కావడంతో కాకడ హారతి సమయంలో భక్తులు వేల సంఖ్యలో హాజరై బాబా ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ ధర్మకర్త శివ సాయి దత్త ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు కాకడ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. శంషాబాద్ మున్సిపల్ తో పాటు జిల్లపల్లి. కాటేదాన్ మామిడిపల్లి శాతం రాయి. గగన్ పహాడ్. పహాడీ షరీఫ్. లక్ష్మీగూడ. వాంబే కాలనీ. చారి నగర్. తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ధరణి మాతో మాట్లాడుతూ... అన్ని దానాల్లోకి అన్నదానం చాలా గొప్పదని అన్నదానం చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుడు ఆశీస్సులు ఉంటాయని తెలిపారు.

## నకిలీ పత్రాలుతో దుబాయ్ పంపిస్తున్న ముఠా అరెస్ట్

**ముఠా గుట్టు రట్టు చేసిన ఎయిర్ పోర్ట్ పోలీసులు**

**పోలీసులను అభినందించిన ఎసిపి శ్రీకాంత్ గౌడ్. సిఐ బాలరాజు.**



శంషాబాద్, మే 15( ప్రభాత ఉ దయం) నకిలీ పత్రాలు సృష్టించి విద్య సరిగా లేని కూలీలను విదేశాల్లో ఎక్కువ డబ్బులు వస్తాయని వారిని నమ్మించి వీసాలు ఇప్పించి దుబాయ్ దేశానికి పంపిస్తున్న ముఠాలో ఇద్దరి సభ్యులను శంషాబాద్ ఎయిర్పోర్ట్. ఎస్ఓటి పోలీసులు పట్టుకొని రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుంచి ఏడు మొబైల్ ఫోన్లు 14 నకిలీ పత్రాలతో తయారుచేసిన పాస్పోర్టులు స్వాధీనం చేసుకున్నారు మొత్తం ముఠాలో ఐదు మంది సభ్యులు ఉండగా వీరిలో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు శంషాబాద్ ఆర్జిఎ ఏర్పాటు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ శ్రీకాంత్ గౌడ్. ఇన్స్పెక్టర్ జే బాలరాజు వివరాలను వెల్లడించారు. వెస్ట్ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామానికి చెందిన అంజి, గోపాల్, బాలాజీ, శివకుమార్, సత్యనారాయణ అనే ఐదుగురు ఒక ముఠాగా ఏర్పడి గ్రామీణ ప్రాంతాల్లో చదువులేని కూలీలకు దుబాయ్ పంపిస్తే మీరు ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఆశ చూపి మొదట వర్కింగ్ వీజాతో పంపిస్తారు ఆ తర్వాత ఆ వీసాలను రద్దుచేసి వాటి స్థానంలో విసిటింగ్ వీసాలు తయారు చేసే తమ బంధువుల దగ్గరికి వెళ్తామని నమ్మబలికి ఏర్పోర్ట్ నుంచి దుబాయ్ పంపుతారు. ఇలా 8 మందిని ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు పంపిస్తున్నారని తెలిసి ఎయిర్ పోర్టు పోలీసులు ఎస్వోటీ పోలీసులు కలిసి ప్రత్యేకంగా తనిఖీలు చేసి ఈ ముఠాను పట్టుకున్నారు. నిందితులను చాకచక్యంగ పట్టుకున్న ఎస్సై యు ఎస్. సిద్దేశ్వర్. ఎస్సై శంకర్. కానిస్టేబుళ్లు రవికుమార్. నరేందర్. శివకుమార్. తదితర సిబ్బందిని ఏసిపి శ్రీకాంత్ గౌడ్ అభినందించారు. వారికి ప్రత్యేక రివార్డును ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ఇన్స్పెక్టర్ జే. బాలరాజు అందజేశారు.




ఎం రాజు ఎస్ శ్రీనివాస్

## అసోసియేట్ ప్రెసిడెంట్‌గా గెలిపించండి

**రెండు ప్యానెల్ ల నుంచి పోటీ పడుతున్న డ్రైవర్‌లు ఎం రాజు, ఎస్ శ్రీనివాస్ లు**

బుద్వేల్, మే 15(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికలలో అసోసియేట్ ప్రెసిడెంట్ పదవి కోసం వర్సిటీ కి చెందిన చెందిన ఇద్దరు డ్రైవర్ లు ఎం రాజు, ఎస్ శ్రీనివాస్ లు పోటీ పడుతున్నారు. ఎం రాజు అనేక సంవత్సరాలుగా ఉద్యోగ సంఘం నాయకుని గా పనిచేస్తుండగా, ఎస్ శ్రీనివాస్ మొదటి సారిగా ఎన్నికల బరిలో నిలిచారు. తమను గెలిపించాలని ఇరువురు గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఎం రాజు కు లాంతరు (కందిలి) గుర్తు కేటాయించగా, ఎస్ శ్రీనివాస్ కు మైకు గుర్తు కేటాయించారు.

## ఉపాధ్యక్షునిగా పోటీ చేస్తున్న తనకు నిచ్చెన గుర్తు పై ఓటు వేసి గెలిపించండి : అబ్దుల్ అంజద్



బుద్వేల్, మే 15(ప్రభాత ఉదయం) : వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏ ప్యానల్ తో సంబంధం లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉపాధ్యక్ష పదవి కోసం పోటీ చేస్తున్న తనను నిచ్చెన గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని వర్సిటీలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న అబ్దుల్ అంజద్ ఉద్యోగులను కోరారు. తనను గెలిపిస్తే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.



## వరంగల్ పార్లమెంట్ పరిధిలోని విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**నిర్వహించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పై విద్యాశాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన ఎంపీ**

వరంగల్ మే 15, (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి , కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాల అమలుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూసమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, వంటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమైన విద్యా పథకాల అమలుపై అధికారుల నుంచి వివరాలు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, టాయిలెట్లు, తాగునీరు, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీల ఏర్పాట్లపై సమీక్షించారు. విద్యార్థుల హాజరు శాతం, డ్రాప్ఔట్ సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా పథకాల అమలులో పారదర్శకత , సమర్థత పెంచాలని ఈ సందర్భంగా ఎంపీ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి స్థానికంగా ఏర్పడిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు మరింత ప్రభావవంతంగా పనిచేయాలన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్‌కు మూలస్తంభంగా మారే కార్యక్రమం కావడంతో, ప్రతి ఒక్క విద్యా పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు.ఈ సమావేశంలో జిల్లాల విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

